పాఠశాలల మరమ్మతు పనుల్లో వేగం పెంచాలి

■ అదనపు కలెక్టర్ అంకిత్

సత్యనారాయణపురం బాలికల ఉన్నత పాఠశాలలో మరమ్మతు పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్

వర్ని, మే 31 : అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. వర్ని మండలం సత్యనారాయణపురం, శ్రీనగర్, బిల్యానాయక్ తండా, జాకోర గ్రామాల్లోని పాఠశాలల్లో కొనసాగుతున్న పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. పాఠశాలలు పునః ప్రారంభమయ్యేలోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జాకోరాలో కంపోస్ట్ షెడ్, నర్సరీ, విలేజ్ నర్సరీను పరిశీలించారు. ఆయన వెంట వర్ని ఎంపీడీవో వెంకటేశ్వర్, ఎంపీవో చందర్, ఎంఈవో శాంతకుమారి, ఏఈ కిరణ్, పంచాయతీ కార్యదర్శి సాయిలు ఉన్నారు.

ఆరోగ్యవంతుడే నిజమైన ధనవంతుడు

■ పొగాకు నివారణ దినోత్సవంలో వైద్యులు

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వైద్యులు

ఖలీల్‌వాడి, మే 31 : ఆరోగ్యవంతుడే నిజమైన ధనవంతుడని నిజామాబాద్ ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ – తెలంగాణ శాఖ ప్రతినిధులు అన్నారు. జిల్లాకేంద్రంలోని ఇందూరు సైకియాట్రిక్ దవాఖానలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. పొగాకు ద్వారా వచ్చే వ్యాధులు, వాటి నివారణపై అవగాహన కల్పించేందుకు ఐఎంఏ ప్రధానకార్యదర్శి శ్రీశైలం, డాక్టర్ విశాల్ ఆకుల కరపత్రాలను ఆవిష్కరించారు. పొగాకు ద్వారా కలిగే అనర్థాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో వైద్యులు వినోద్‌కుమార్, జీవన్‌రావు, రాజేంద్రప్రసాద్, ధన్‌పాల్ వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

లాడ్జీల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలి

వినాయక్‌నగర్, మే 31 : జిల్లాకేంద్రంలోని లాడ్జిల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, పేకాడకుండా చూడాలని వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు సూచించారు. ఒకటో టౌన్, నాల్గో టౌన్ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని లాడ్జీల యజమానులు, మేనేజర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. లాడ్జిల్లో బస చేసేందుకు వచ్చే వారి పూర్తి ఆధారాలు తీసుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు

కమ్మర్‌పల్లిలో ఫెర్టిలైజర్ షాపులో తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్సై, అధికారులు

సిరికొండలో రిజిస్టర్లు, బిల్లులను పరిశీలిస్తున్న అధికారులు

రూరల్ మండలంలోని విత్తనాల షాపులో రికార్డులను పరిశీలిస్తున్న వ్యవసాధికారులు, ఎస్సై మహేశ్

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు
- జిల్లాలోని పలు ఎరువులు, విత్తనాల షాపుల్లో అధికారుల తనిఖీలు

బోధన్/ మోర్తాడ్/ భీమ్‌గల్/ బాల్కొండ/ వేల్పూర్/ ఎడపల్లి/ ఆర్మూర్‌టౌన్/ సారంగాపూర్/ రుద్రూర్/ డిచ్‌పల్లి/ సిరికొండ/ ఇందల్వాయి/ మే 31 :

కల్తీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు హెచ్చరించారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని పలు ఎరువులు, విత్తనాల విక్రయ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులకు బిల్లులు అందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ దుకాణంలో తూకంలో తేడాలు గుర్తించి సదరు దుకాణాదారుడికి నోటీసులు జారీ చేయాలని జిల్లా వ్యవసాయాధికారి వాజీద్ హుస్సేన్‌కు సూచించారు. ఈ దుకాణాలను నిత్యం పర్యవేక్షించాలని వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. ఎరువులు, విత్తనాల్లో కల్తీలు ఉన్నా, తేడాలు ఉన్నా సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులే కాకుండా ఇతర శాఖల అధికారులతో కూడా తనిఖీలు చేయించాలని సూచించారు. ఆయన వెంట ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, వ్యవసాయశాఖ ఇన్‌చార్జి ఏడీఏ సంతోష్, బోధన్ తహసీల్దార్ గంగాధర్ ఉన్నారు. విత్తన చట్టాలకు లోబడి విత్తనాలను విక్రయించాలని మోర్తాడ్ మండల వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్ సూచించారు. కమ్మర్‌పల్లిలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎస్సై రాజశేఖర్‌తో కలిసి విత్తన డీలర్‌షాపులను తనిఖీ చేశారు. విత్తనవ్యాపారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఈవోలు పాల్గొన్నారు. భీమ్‌గల్ మండల వ్యవసాయాధికారి సాయికృష్ణ మండల పరిధిలోని పలు విత్తన షాపుల్లో తనిఖీ చేశారు. కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై హరిబాబు, వ్యవసాయాధికారులు లక్ష్మి, భార్గవ్ పాల్గొన్నారు. బాల్కొండ మండల ఇన్‌చార్జి వ్యవసాయాధికారి మహ్మద్ అబ్దుల్ మాలిక్ మండల పరిధిలోని పలు విత్తన షాపుల్లో తనిఖీ చేసి మాట్లాడారు. మండలంలోకి నకిలీ విత్తనాలు ప్రవేశించకుండా పోలీసు, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ కమిటీలు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. వేల్పూర్ మండల కేంద్రంలో టాస్క్‌ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో విత్తన డీలర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. భీమ్‌గల్ ఏడీఏ మల్లయ్య, మండల వ్యవసాయాధికారి నర్సయ్య, తహసీల్దార్, సరిత, వినయ్ పాల్గొని డీలర్లకు అవగాహన కల్పించారు. ఎడపల్లి మండల కేంద్రంలోని పలు ఫెర్టిలైజర్ షాపుల్లో మండల టాస్క్ ఫోర్స్ టీమ్ ఆధ్వర్యంలో ఏవో సిద్ది రామేశ్వర్ తనిఖీ నిర్వహించారు. తహసీల్దార్ కె.దన్వల్, ఎస్సై వంశీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ఎరువులు, విత్తన విక్రయ దుకాణాలను ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో రవి కుమార్, తహసీల్దార్ గజానన్, వ్యవసాయ శాఖ అధికారి హరికృష్ణ తనిఖీ చేశారు. రూరల్ మండలంలోని వీరభద్ర ఫెర్టిలైజర్ షాపును తహసీల్దార్ అనిరుధ్, మండల వ్యవసాయాధికారిణి హీరాజాదవ్, ఎస్సై మహేశ్ తనిఖీ చేశారు. వారివెంట గిర్దావర్ హరీశ్‌రెడ్డి ఉన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలో ఏవో నగేశ్‌రెడ్డి, తహసీల్దార్ వెంకటేశం, ఎస్సై అప్పారావు విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు. జక్రాన్‌పల్లి మండలకేంద్రంలోని విత్తన కంపెనీలను తహసీల్దార్ కిరణ్మాయి, ఎస్సై తిరుపతి, వ్యవసాయాధికారిణి దేవిక, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తనిఖీ చేశారు. డిచ్‌పల్లి మండల కేంద్రంతోపాటు నడ్పల్లిలోని ఫెర్టిలైజర్ దుకాణాలను రూరల్ ఏడీఏ ప్రదీప్‌కుమార్, ఎస్సై మహేశ్, ఏవో రాంబాబు, ఆర్ఐ సంతోష్ తనిఖీ చేశారు.

సిరికొండ మండల కేంద్రంతోపాటు కొండూర్‌లో విత్తన, ఎరువులు దుకాణాలను తహసీల్దార్ రవీందర్‌రావు, మండల వ్యవసాయాధికారి వెంకటేశ్, ఏఎస్సై బాల్‌సింగ్ తనిఖీ చేశారు. ఇందల్వాయి మండల కేంద్రంలోని విత్తనాల షాపులను మండల ఇన్‌చార్జి వ్యవసాయాధికారి రాంబాబు, పోలీసు సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు.

ఆదివాసీ నాయక్‌పోడ్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ఖలీల్‌వాడి/ఆర్మూర్‌టౌన్, మే 31 : ఆదివాసీ నాయక్‌పోడ్ ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఆ కుల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఆర్మూర్‌లోని ఎంఆర్ గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించిన పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదివాసీ నాయక్‌పోడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్వర్, ప్రధానకార్యదర్శి కోసెడుగు రవి హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, ఉద్యోగాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలు పొందిన విద్యార్థులతో ఆదివాసీ నాయక్‌పోడ్ ఉద్యోగ సంఘం ప్రతినిధులు

ప్రాధాన్యతా పనులు ముందుగా చేయించండి

కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

ఎడపల్లి మండలం బ్రాహ్మణ్ పల్లిలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

శక్కర్‌నగర్/ఎడపల్లి, మే 31: పాఠశాలల్లో కొనసాగుతున్న పనులు ప్రాధాన్యతా క్రమంలో చేయించాలని, ముందుగా అత్యవసర పనులు పూర్తి చేయించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని బురుడుగల్లీ ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, డీఈఈ నాగేశ్, ఏఈలు సూర్య శ్రీనివాస్, శివకృష్ణకు సూచనలు చేశారు. సమస్యలుంటే తన దృష్టికి తేవాలని సూచించారు. ఎడపల్లి మండలం ఏఆర్‌పీ, బ్రాహ్మణ్‌పల్లి గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు తనిఖీ చేశారు. బ్రాహ్మణ్‌పల్లిలో ప్రభుత్వ పాఠశాలలో చిన్న పనులకు పెద్ద ఎత్తున మరమ్మతులు చేపట్టడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. అనంతరం ఏఆర్‌పీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిథిలావస్థకు చేరిన భవనాన్ని కూల్చి విద్యార్థులకు ఆట స్థలంగా మార్చాలని డీఈవో దుర్గాప్రసాద్‌కు సూచించారు విద్యార్థుల సంఖ్య పెంచాలని అన్నారు. మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతు పనులను తనిఖీ చేయాలని డీఈవోను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ దన్వాల్, ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంఈవో రామారావు, అధికారులు ఉన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

గౌరవ వందనం స్వీకరిస్తున్న సీపీ

వేల్పూర్, మే 31: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను సీపీ కల్మేశ్వర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని క్రైమ్ వివరాలను ఎస్సై వినయ్‌ని అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదునూ స్వీకరించాలని సూచించారు. సీపీ వెంట అడిషనల్ ఎస్పీలు శేషాద్రినిరెడ్డి, చైతన్యరెడ్డి, ఆర్మూర్ ఏసీపీ బస్వారెడ్డి తదితరులున్నారు.

'భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులను గణితం బోధించమనడం సరికాదు'

ఖలీల్‌వాడి, మే 31 : రాష్ట్ర ప్రభుత్వం భౌతిక, రసాయనం శాస్త్రంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులను గణిత బోధన చేయమనడం సరికాదని భౌతిక, రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుజ్జ శివప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు 6, 7, 8వ తరగతి విద్యార్థులకు గణితం బోధించాలని ఇటీవల విద్యాశాఖ కార్యదర్శి విడుదల చేసిన 1143 ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని కోరారు. గణిత ఉపాధ్యాయులు కేవలం 8, 9, 10 తరగతులకు మాత్రమే బోధించమనడం పక్షపాత వైఖరిని సూచిస్తున్నదని పేర్కొన్నారు.

జడ్పీ ఇన్‌చార్జి డిప్యూటీ సీఈవోగా శ్రీనివాసరావు

సుందర వరదరాజన్ దంపతులను సన్మానిస్తున్న జడ్పీ ఉద్యోగులు

ఖలీల్‌వాడి, మే 31 : నిజామాబాద్ జడ్పీ ఇన్‌చార్జి డిప్యూటీ సీఈవోగా శ్రీనివాస్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన సుందర వరదరాజన్ శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ మేరకు జడ్పీ ఇన్‌చార్జి డిప్యూటీ సీఈవోగా నందిపేట్ ఎంపీడీవో శ్రీనివాస్‌రావు బాధ్యతలు చేపట్టారు. ఆయనకు జడ్పీ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. పదవీ విరమణ పొందిన డిప్యూటీ సీఈవో సుందర వరదరాజన్ దంపతులను జడ్పీ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.

సంక్షిప్తంగా..

- **'డబుల్' ఇండ్ల వద్ద సమస్యలు పరిష్కరించాలి-** ఇందల్వాయి, మే 31 : మండలకేంద్రంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో అనంతరావు, తహసీల్దార్ వెంకట్‌రావు, ఎస్సై మహేశ్‌కు లబ్ధిదారులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఇండ్ల వద్ద డ్రైనేజీని మూసివేసి, ఇష్టానుసారంగా మాట్లాడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని అన్నారు.
- **భీల్లా రామాలయంలో డీపీవో పూజలు-** డిచ్‌పల్లి, మే 31 : భీల్లా రామాలయంలో జిల్లా పంచాయతీ అధికారి తరుణ్‌కుమార్ దంపతులు శుక్రవారం పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు సుమిత్ శర్మ దేశ్‌పాండే ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వదించారు. ఆయన వెంట ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, నడ్పల్లి, భీల్లా డిచ్‌పల్లి జీపీ కార్యదర్శులు కిషన్‌రావు, వినయ్‌కుమార్ ఉన్నారు.
- **భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి -** డిచ్‌పల్లి, మే 31 : భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మెంట్రాజ్‌పల్లి రైతులు తహసీల్ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామంలోని సర్వేనంబర్ 246లో ఉన్న భూమిలో కొన్నేండ్లుగా తాము కబ్జాలో ఉన్నామని, తమ వద్ద పట్టాలు ఉన్నాయని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు తమ భూముల్లో సర్వే చేపడుతున్నారని, ప్రశ్నిస్తే పల్లె సాయికుమార్, పల్లె శ్రీనివాస్ భూమిని విక్రయించారని చెబుతున్నారని తెలిపారు. తమకు న్యాయం చేయాలని కోరారు.
- **నవీపేటలో పొగాకు నిరోధక ప్రతిజ్ఞ-** నవీపేట,మే 31: మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో శుక్రవారం ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని దవాఖాన పర్యవేక్షకుడు కిషన్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. పొగాకు తాగడం, ఉత్పత్తి చేయడాన్ని ప్రేరేపించబోమన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist. Nizamabad** agreed to accord Loan to **Budda Shiva** S/o. Budda Sayanna, Aged 52 Yrs, Occ: Business, R/o.H.No.6-82, Muslimwada, Nandipet Village & Mandal, Nizamabad (Dist) (Borrower/Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

Existing RCC Roofed residential building bearing G.P.No.1-168/1/B (Assessment No. 3896) Constructed in Plot No.2 in Sy. No. 657/A measuring total site area 1860 Sq.fts or 206.66 Sq.Yds or 172.79 Sq.Mtrs and RCC Roofed Built up area 942.93 Sq.fts situated at Nandipet Village and Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Nandipet, under the Jurisdiction of Regn.Sub Dist Armoor and Regn.Dist Nizamabad (Subject matter of the Regd.Sale Deed Sale No.753/2024 Dtd.01.02.2024 SRO Armoor)

Bounded by: North: 18'-0" wide Road, **South:** Plot No.3 Sunkari Mamatha, **East:** Plot No.1 and Sai Junior College **West:** House of Budda Sayanna

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409

పాఠశాలలో మరమ్మతు పనులను ఎప్పుడు పూర్తిచేస్తారు?

■ గ్రామసభలో గ్రామస్తుల మండిపాటు

కోటగిరి, మే 31 : పొతంగల్ మండలకేంద్రంలోని పాత పొతంగల్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, ఈ 12న స్కూల్ ప్రారంభం కానుందని.. మరమ్మతు పనులు ఎప్పుడు పూర్తవుతాయని గ్రామస్తులు మండిపడ్డారు. పొతంగల్ జీపీ కార్యాలయ ఆవరణలో సాధారణ గ్రామసభను ప్రత్యేకాధికారి మారుతి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి చంద్రకాంత్ ఆదాయ, వ్యయాల నివేదికను చదివి వినిపించారు. పాఠశాలల పునః ప్రారంభంలోగా మరమ్మతు పనులను పూర్తిచేయాలని కోరారు. ఏఈవో సుప్రియ మాట్లాడుతూ.. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ మర్కెల్ గంగాధర్‌పటేల్, ఎంపీటీసీ కేశ వీరేశం, గంట్ల విఠల్, శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇసుక రవాణాను అడ్డుకోవాలి

ఆర్మూర్‌లో ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు

భీమ్‌గల్/ఆర్మూర్‌టౌన్, మే 31: భీమ్‌గల్ మండలంలోని బెజ్జోరా కప్పలవాగు నుంచి కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి అనుచరులు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని, అధికారులు అడ్డుకోవాలని కోరుతూ భీమ్‌గల్ ఎంపీపీ మహేశ్, జడ్పీటీసీ రవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య శుక్రవారం ఆర్డీవో రాజాగౌడ్‌కు ఆర్మూర్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కప్పలవాగు నుంచి రాత్రీ పగలూ తేడా లేకుండా పెద్ద లారీల్లో ఇతర ప్రాంతాలకు ఇసుక తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా కొనసాగుతోందన్నారు. అడ్డుకోవాల్సిన రెవెన్యూ, పోలీసు అధికారులు మౌనంగా ఉండడం పలు అనుమానాలకు తావిస్తున్నదని పేర్కొన్నారు. ఇప్పటికే తహసీల్దార్‌కు, పోలీసులకు వినతిపత్రాలు అందజేసినా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోయిజ్, బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కర్త ముత్తన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ భగత్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు నవీన్, సర్వర్, నాయకులు శంకర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

చెరువుల్లో అక్రమ తవ్వకాలు

చందూర్/ రుద్రూర్, మే 31 : చెరువుల్లో పూడిక తీతలు తీసి మట్టిని తరలిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ శాంత హెచ్చరించారు. చందూర్ మండలంలోని కారేగాం ఊర చెరువులో రెండురోజులుగా అక్రమంగా మట్టి తవ్వుతున్నట్లు స్థానికుల ద్వారా తెలుసుకున్న ఇరిగేషన్ ఏఈ జీవన్ నోటీసులను అందజేశారు. చెరువులో మట్టి తవ్వడం, తరలిస్తే ఊరుకునేది లేదని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో పొక్లెయిన్లతో మట్టి తవ్వి, ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. రుద్రూర్ మండలంలోని చిక్కడ్‌పల్లి చెరువులో నుంచి రాత్రి వేళల్లో మట్టి తరలిస్తున్నారని గ్రామస్తులు తహసీల్దార్ వెంకటేశానికి శుక్రవారం ఫిర్యాదు చేశారు. గురువారం అక్రమంగా మట్టి తరలిస్తున్నారనే ఫిర్యాదుతో ట్రాక్టర్లు, పొక్లెయిన్‌ను సీజ్ చేసినప్పటికీ గురువారం రాత్రి మళ్లీ చెరువులో నుంచి మట్టి తరలించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు. మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అహల్యా బాయి హోల్కర్‌కు నివాళి

రెంజల్/బోధన్‌రూరల్/కోటగిరి, మే 31: రెంజల్ మండలంలోని కందకుర్తి గోదావరి వద్ద మహారాణి అహల్యా బాయి హోల్కర్ జయంతిని శుక్రవారం నిర్వహించారు. సామాజిక సామరస్యతా రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్, ఉపాధ్యక్షుడు పోతనకర్ సందికర్ పాల్గొన్నారు. బోధన్ మండలంలోని కల్దుర్కిలో కుర్మ సంఘం ఆధ్వర్యంలో, పొతంగల్ మండలం సుంకినిలో గ్రామస్తులు అహల్యాబాయి జయంతి నిర్వహించారు.

ఆర్మూర్ అభివృద్ధికి కృషి

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య

ఆర్మూర్‌టౌన్, మే31: పట్టణ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన శుక్రవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పట్టణ అభివృద్ధితోపాటు 39 అంశాలపై చర్చించారు. మున్సిపల్ కమిషనర్ రాజు, వైస్ చైర్మన్ మున్నా, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితంగానే బీడీ కార్మికుల వేతనాల పెంపు

మోర్తాడ్, మే31: పోరాటాల ఫలితంగానే బీడీ కార్మికుల మూల వేతనం పెంపునకు బీడీ యాజమాన్యం అగ్రిమెంట్ చేసుకుందని తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సత్తెక్క అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. జమున, చిన్నక్క తదితరులు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్‌ను మూసివేయాలి

శక్కర్‌నగర్, మే 31: అయ్యప్ప స్కానింగ్ సెంటర్‌ను మూసివేసి, అశ్లీల సంఘటనకు బాధ్యులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళా సంఘం బోధన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఆ సంఘం పట్టణ కమిటీ అధ్యక్షురాలు బి. నాగమణి మాట్లాడారు.అనంతరం కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు.

నిజామాబాద్ పోలీస్ శాఖలోని సివిల్, ఏఆర్ విభాగాలో విధులు నిర్వర్తించి శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన సిబ్బందికి సీపీ కల్మేశ్వర్ సింగేనవార్ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. వారిని సన్మానించి, సర్టిఫికెట్లు అందజేసి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. – వినాయక్‌నగర్, మే 31

ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీని కామారెడ్డిలో జిల్లా బంజారా సేవా సంఘం ప్రతినిధులు శుక్రవారం కలిశారు. రాంపూర్ సొసైటీ చైర్మన్ బాదావత్ తారాచంద్‌ను ఐడీసీఎంఎస్ చైర్మన్‌గా నియమించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. – డిచ్‌పల్లి, మే 31

రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి

మోర్తాడ్, మే31: మోర్తాడ్ మండలం దొన్కల్ శివారులో జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల కేంద్రానికి చెందిన మర్క వినయ్(16) మృతి చెందాడు. ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మోర్తాడ్‌కు చెందిన మర్క వినయ్, కొరవెల్లి శివకృష్ణ బైక్‌పై ఆర్మూర్ వైపు వెళ్తున్నారు. ఎదురుగా వస్తున్న గూడ్స్ వాహనం ఢీకొట్టింది. బైక్‌పై వెళ్తున్న ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. గూడ్స్ వాహనంలో వస్తున్న డ్రైవర్, క్లీనర్‌కు కూడా గాయాలయ్యాయి. వీరందరినీ 108 అంబులెన్సులో నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వినయ్ మృతి చెందాడని, శివకృష్ణ పరిస్థితి విషమంగా ఉందని ఎస్సై తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆగి ఉన్న లారీని ఢీకొని ఒకరు..

ఆర్మూర్‌టౌన్, మే31: చేపూర్ సమీపంలో 63వ జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని బైక్ ఢీ కొన్న ఘటనలో పల్లెపు నర్సయ్య(63) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మోర్తాడ్ మండలం శెట్‌పల్లి గ్రామానికి చెందిన నర్సయ్య పెర్కిట్ సమీపంలో బంధువుల అంత్యక్రియలకు వెళ్లాడు. అనంతరం తిరుగు ప్రయాణంలో తన బంధువు నగేశ్ ద్విచక్ర వాహనంపై వెనక కూర్చుని వెళ్తున్నాడు. ఆగి ఉన్న లారీని ద్విచక్రవాహనం వెనుక నుంచి ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన నర్సయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. వాహనం నడుపుతున్న నగేశ్‌కు తీవ్ర గాయాలు కావడంతో జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ